


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శనివారం 06 డిసెంబర్ 2025 పేజీలు 06

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్




## ఈ వి ఎం గోదాము వద్ద

### పటిష్టమైన బందోబస్తు చర్యలు

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఈ వి ఎం గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పోలీసు సిబ్బంది సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు చేపట్టడంతో పాటు 24 గంటలు సి సి కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మహిళలు అన్ని రంగాల్లో

## అభివృద్ధి చెందాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి**

**తిర్యాణి,సూర్య మేజర్ న్యూస్ :**

మహిళలు అని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆసిఫాబాద్ కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనం నిర్వహణ, మహిళా స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలపై సమీక్షించి పొదుపు సంఘాల ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాలకు



ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక చేయూత పథకాలను సక్రమంగా అమలు చేస్తూ మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్‌మన్ పథకం క్రింద మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు,పిల్లలు, కిశోర బాలికల సంక్షేమంలో భాగంగా సకాలంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని, గర్భిణులు గర్భస్థ సమయంలో పాటించవలసిన జాగ్రత్తలను వివరించాలని,సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎదుగుదల లోపం గల పిల్లలను గుర్తించి సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పి.వి.టి.జి. (ముఖ్యంగా ప్రమాదంలో ఉన్న గిరిజన సమూహాలు) లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా చూడాలని తెలిపారు. ( మిగితా.2లో )

### నామినేషన్ల ప్రక్రియ

## ప్రశాంతంగా సాగుతోంది

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్:**



జిల్లాలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఎటువంటి అంతరాయాలు లేకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం భైంసా మండలం మాటేగాం గ్రామంలోని నామినేషన్ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మూడవ దశ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్, నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులతో మాట్లాడారు. బ్యాంకు ఖాతాల తెరవడంలోనూ, కుల ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియలోనూ, అలాగే నామినేషన్ కేంద్రాల్లోనూ ఎటువంటి ఇబ్బందులు ఎదురయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థుల నుంచి వచ్చిన స్పందన ఆధారంగా ఫీల్డ్ స్థాయిలో అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరిస్తున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా, ఇప్పటి వరకు స్వీకరించిన నామినేషన్ పత్రాలకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి, నిబంధనల ప్రకారం నమోదులు సక్రమంగా జరుగుతున్నాయో లేదో తనిఖీ చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఎక్కడైనా చిన్న సమస్య వెలుగు చూసినా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఎంపీడీఓ నీరజ్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

**- శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం**

**- సిఐ శశిధర్ రెడ్డి**

**మందమర్రి, డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్.**



గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రౌడీ షీటర్లు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి హెచ్చరించారు. రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అసాంఘిక కార్యకలాపాలు, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, రాజకీయ హింసలు నివారించడానికి, ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు మందమర్రి సర్కిల్ పోలీసులు చర్యలు ముమ్మరం చేశారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి నేతృత్వంలో సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చి, ఎన్నికల సమయంలో వారు అనుసరించాల్సిన విధివిధానాలను సూచించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా, ప్రజలను బెదిరించినా, శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రయత్నం చేసినా ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు ముగిసే వరకు ప్రతి రౌడీషీటర్ పోలీస్ నిఘాలో ఉంటారని, ఎన్నికల ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై ఎస్ రాజశేఖర్, రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్, కాసిపేట ఎస్ఐ ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### దొడ్డి కొమరయ్య జీవిత చరిత్ర

## పోస్టర్ల విడుదల

**ఆసిఫాబాద్, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమరయ్య జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతున్న చలన చిత్రం దానికి సంబంధించిన పోస్టర్లను శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలోని కోట్నాక భీంరావ్ పిల్లల పార్కులో ఎమ్మెల్యే కోవలక్ష్మి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మర్సకోల సరస్వతి, గంధం శ్రీనివాస్, జీవన్, అలి, నిసార్ తదితరులు పాల్గొన్నారు.



### ఎన్నికల విధుల్లో రిటర్నింగ్

## అధికారుల పాత్ర కీలకం

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, డిసెంబర్ 05,సూర్య మేజర్ న్యూస్**



గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో స్టేజ్ – 2 రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం జడ్పీ సమావేశ మందిరంలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల స్టేజ్– 2 రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ మొదట విడత ఎన్నికల నిర్వహణలో భాగంగా ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్, గాదిగూడ, సిరికొండ, ఇచ్చోడ మండలాల్లోని స్టేజి –2 రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైందని, ప్రతి అంశాన్ని క్షున్నంగా పర్యవేక్షించాలని అన్నారు. ( మిగితా...2లో )

సూర్య
www.suryaa.com
శనివారం 06 డిసెంబర్ 2025

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి - జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి



**మొదటి పేజీ తరువాయి...**

మండలంలోని రాళ్ల కన్నెపల్లి గ్రామంలో గల ప్రాథమిక, ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, రిజిస్టర్లు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని, తరగతి గదులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. మన ఊరు - మన బడి పనుల పురోగతిని సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సందర్శించి పనుల నాణ్యత, పురోగతిని పరిశీలించారు. నిరుపేదలకు ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని, నిర్దేశిత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులు సమన్వయంతో పని చేసి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేముల మల్లేశ్, పంచాయతీరాజ్ ఏ ఈ సుహాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**మొదటి పేజీ తరువాయి...**

ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడంతోపాటు ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించి ఫలితాలు టీ -పోల్ పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. నిర్ణిత ప్రొఫార్మాల ప్రకారం పత్రాలను 3 కవర్ లలో నింపి రెసెప్షన్ కేంద్రంలో అందజేసే బాధ్యత రిటర్నింగ్ అధికారులదేనని వివరించారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం, అభ్యర్థుల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనల పరిశీలన, ఖర్చుల వివరాలు నమోదు, పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్, ఇతర సంబంధిత అంశాలను పర్యవేక్షించాల్సిన బాధ్యత వారిదేదని తెలిపారు. ఈ నెల 10 వ తేదీన పోలింగ్ కేంద్రానికి చేరుకుని 11వ తేదీ ఉదయం 6 గంటల నుంచి ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహించాలని, మధ్యాహ్నం 2 గంటల నుండి వార్డుల వారిగా కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. చివరగా సర్పంచ్ ఎన్నిక అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించాలని తెలిపారు. సర్పంచ్ బ్యాలట్ గులాబీరంగుతో, వార్డు మెంబర్ బ్యాలట్ తెలుపు రంగుతో ముద్రించడం జరిగిందని, కౌంటింగ్ ప్రక్రియలో జాగ్రత్తలు వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు నంబరింగ్ వేయాలని, ఎక్కువ వార్డులు ఉన్న పోలింగ్ కేద్రాల వద్ద హెల్ప్ డెస్క్ ల ద్వారా ఓటర్లకు సమాచారం తెలియజేయాలని సూచించారు. మొదటి విడతలో 32 పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయని, స్టేజ్- టు అధికారులు ఈ ప్రకియ చేపట్టే అవసరం లేదని తెలిపారు. మొదటి విడత గ్రామా పంచాయితి ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందికి రేపటి నుండి 8 తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరిగిందని, ఆయా ఫెలిసిటేషన్ కేంద్రాల్లో ఫారం -14 నింపి ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు టి. వెంకన్న, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా శిక్షణ నోడల్ అధికారి మనోహర్, డీపీఓ రమేష్, డిఎల్పీఓ ఫణీందర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్రిక్తతకు దారి తీసే వ్యాఖ్యలు చేస్తే చర్యలు : ఎస్సై అనూష

**జన్నారం, డిసెంబర్ 05, సూర్య మేజర్ న్యూస్ :**



ఇతరులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు భంగం కలిగించే వారిపట్ల న్యాయా పరమైన శిక్షల ప్రకారం సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి అవసరమైతే అరెస్టు చేయడం జరుగుతుందని అన్నారు. సోషల్ మీడియాలో కానీ ప్రజా వేదికలపై అసత్య ప్రచారం చేయడం ఎన్నికల నిర్వాహక చట్టాలకు విరుద్ధం అవుతుందని, ఈ విషయం ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలన్నారు. ఎవరైనా వ్యక్తులు పార్టీలను లక్ష్యంగా చేసుకొని వ్యక్తులను ఉద్దేశించి తప్పుడు సమాచారాన్ని పంపిస్తే అది సైతం నేరం అవుతుందని అన్నారు. ఎవరైనా గ్రామాలలో అనుమానాస్పద ప్రచారాలు లేదా దుష్ప్రచారాలు గుర్తించిన పక్షంలో వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే కర్తవ్య భావంతో ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలని కోరారు.

## బెల్లంపల్లిలో ఎన్నికల సందర్భంగా ముందస్తు ముమ్మర తనిఖీలు

### - శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం.

**బెల్లంపల్లి, డిసెంబర్ 05, సూర్య మేజర్ న్యూస్:**

రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ఝా ఆదేశానుసారం మంచిర్యాల డిసిపి భాస్కర్, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ పర్యవేక్షణలో బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హానోక్ శుక్రవారం రోజున సాయింత్రం బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సాధారణ ఎన్నికల నేపథ్యంలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలతో పాటు టీ అండర్ బ్రిడ్జి పైన సిబ్బందితో కలిసి విస్తృత తనిఖీలు చేపట్టడం జరిగింది. సాధారణ సార్వత్రిక సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల్లో భాగంగా ముందస్తుగా ఎలాంటి గొడవలు జరగకుండా ఈ తనికిలు నిర్వహించడం జరిగింది. ఎన్నికల ప్రక్రియ మొదలుకొని ఫలితాల వెల్లడించే వరకు ప్రతిరోజు ఈ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు పోలీసు శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరించాలని చట్టాన్ని ఉల్లంఘించే పనులు ఎవరైనా చేస్తే ఉపేక్షించకుండా వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అసాంఘిక శక్తులకు ఎవరు తావివ్వొద్దని గుర్తు తెలియని అనుమానిత వ్యక్తులు ఎక్కడైనా కనిపిస్తే తమకు సమాచారం అందించాలన్నారు. ఆపద సమయంలో కానీ అత్యవసర సమయంలో 100 నెంబర్ కు సమాచారం అందిస్తే తమ సిబ్బంది అక్కడికి చేరుకొని సమస్యను పరిష్కరించడం జరుగుతుంది.



### సాయుధ దళాల పతాక

## దినోత్సవ వేడుకలు

### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

**ఆదిలాబాద్, డిసెంబర్ 05,సూర్య మేజర్ న్యూస్**



విద్యార్థి దశ లోనే దేశ భక్తి, సేవాభావం అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సాయుధ దళాల పతాక దినోత్సవ వేడుకల్లో బాగంగా శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఎన్ సి సి క్యాడెట్లకు కలెక్టర్ తన వంతు విరాళాలన్నీ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండే దేశ భక్తి, సేవాభావం అలవర్చుకోవాలని, దేశ రక్షణకు అంకితమైన సైనికుల కుటుంబాల సహాయార్థం ఎన్.సి.సి. క్యాడేట్స్ ఎక్కువ మొత్తంలో విరాళాలు సేకరించాలని సూచించారు. శత్రు దేశాల నుండి రక్షణన కల్పిస్తున్న మన సైనికులకు ఎంత విరాళాలు అందజేసిన తక్కువేనని, ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని భాగస్వాములు కావాలనీ పిలుపునిచ్చారు. 5 ఎన్.సి.సి. క్యాడేట్ జట్లు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో, ప్రభుత్వ కార్యాలయాలు, అనుభంద సంస్థలు, దుకాణాలు, బస్టాండ్, రైల్వే స్టేషన్ లలో పౌరుల చొక్కాలకు స్టిక్కర్లు అతికించి విరాళాలు సేకరించి సైనిక సంక్షేమ సహాయ నిధి ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎన్ సి సి క్యాడెట్ లను కలెక్టర్ అభినందించారు. ఉదార దాతలు తరువాత రోజులలో సైతం డి.డి. లేదా చెక్కు ద్వారా డైరెక్టర్, సైనిక వెల్ఫేర్, హైదరాబాద్-82, పేరున జమచేయవచ్చని తెలిపారు. 80జి (ఎస్) (6) సెక్షన్ 1961 ఆదాయ చట్టం ప్రకారం సహాయ నిధి మొత్తానికి పన్ను మినహాయింపు ఉందనీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమాధికారి బి. స్రవంతి (ఇంచార్జ్), మాజీ సైనికులు శంకర్ దాస్, దేవన్న, అశోక్, ఎస్.సి.సి. క్యాడేట్స్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### న్యాయవాదుల సమస్యల

## పరిష్కారానికి కృషి చేస్తా

### - కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అడ్వకేట్ అశోక్ గౌడ్

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ అడ్వకేట్‌ల బార్‌కు విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ ఛైర్మన్ పొన్నం అశోక్ గౌడ్‌ని ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులు అసిఫ్ అలీ, షబ్బీర్ పాషా, బాశెట్టి శివ, సలీమ్ ఖాన్ తదితరులు శుక్రవారం ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ, బార్ కౌన్సిల్ మెంబర్‌గా చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, రాబోయే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. న్యాయవాదులకు భీమా సదుపాయాలు, రక్షణ చట్టం అమలు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. సురేష్, న్యాయవాదులు నేరేళ్ల సత్యనారాయణ, మట్టేరి రాజశేఖర్, వెంకట్ మహేంద్ర, శివ, షబ్బీర్ పాషా, సలీమ్ ఖాన్, షేఖ్ ఖదీర్, భూమి రవీందర్, ఎర్ర రవి, కదర్ల వెంకటేష్, రాజశేఖర్ పంతులు తదితరులు పాల్గొన్నారు.



### మండలంలో

## ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు

**చింతలమానేపల్లి, డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా ఎస్పీ నీతిక పంత్ ఆదేశాల మేరకు కాగజ్నగర్ డిఎస్పీ ఆదేశానుసారం కౌటాల సిఐ సంతోష్ కుమార్ పర్యవేక్షణలో పంచాయతీ ఎన్నికల దృష్ట్యా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండల కేంద్రంతో పాటు గంగాపూర్, రణవెల్లి, రవీంద్రనగర్ గ్రామాలలో వీధుల గుండా పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నుండి ఛత్రపతి శివాజీ చౌరస్తా వరకు పోలీసులు ప్రత్యేక బలగాలతో ఫ్లగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలని సూచించారు. వ్యక్తిగత దూషణలు పార్టీలు బలోపేతం చేసిన అభ్యర్థుల మధ్య గొడవలు లేకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేల ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రశాంత వాతా వరణంలో ఎన్నికలు నిర్వహించేలా ప్రజలు సహకరించాలని సిఐ సంతోష్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు ఇస్లావత్ నరేష్, చంద్రశేఖర్, సురేష్, సర్దార్ పాషా, పోలీస్ సిబ్బంది, పోలీస్ ప్రత్యేక బలగాలు పాల్గొన్నారు.



# ఐ.టి.డి.ఎ. పల్స్ యాప్ ద్వారా విద్యార్థులకు అందించే పౌష్టిక ఆహారంపై పర్యవేక్షణ

## ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్

**మంచిర్యాల,డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐ.టి.డి.ఎ.) పరిధిలో గల 4 జిల్లాలు ఆదిలాబాద్,నిర్మల్,మంచిర్యాల, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్‌లలోని గిరిజన పాఠశాలలు/సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహారంపై ఐ.టి.డి.ఎ.పల్స్ యాప్ ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు కామన్ డైట్ మెనూ సక్రమంగా అమలు చేయడానికి యాప్ ను ప్రారంభించడం చేయడం జరిగిందని,ఈ యాప్ ద్వారా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు/ వసతి గృహ సంక్షేమ



అధికారులు ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం భోజనం,సాయంత్రం స్నాక్స్,రాత్రి భోజనం ఫోటోలు యాప్‌లో అప్ లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు యాప్ ను ఉపయోగించి ఫొటోస్ అప్లోడ్ చేస్తున్నారని, ఈ ఫోటోలు, వివరాలను నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ యాప్ లో ఏవైనా సమస్యలు ఉన్నచో ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందని, ఆహారంలో నాణ్యత, పరిశుభ్రతను నిర్ధారించడానికి ఫోటోలను అప్లోడ్ చేసిన తర్వాత రోజు వారీగా ప్రాజెక్టు అధికారి పేషి స్వయంగా పర్యవేక్షిస్తుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు/ వసతి గృహ సంక్షేమ అధికారులు "ఎ.ఐ." ద్వారా అప్లోడ్ చేసిన ఆహార పదార్థాలు, నాణ్యతను పర్యవేక్షించడం జరుగుతుందని, వచ్చే విద్యా సంవత్సరం నుండి పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## నామినేషన్లను విధిగా టీ పోల్‌లో ఆన్లైన్ చేయండి

**బోథ్, డిసెంబర్ 5. సూర్య మేజర్ న్యూస్:** నామినేషన్ల ప్రక్రియ ముగిసిన వెంటనే ప్రతి నామినేషన్ ను విధిగా టీ పోల్ ఎన్నికల వెబ్ సైట్ లో నమోదు చేయాలని రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు టీ. వెంకన్న అన్నారు. శుక్రవారం ఆయన బోథ్ మండల కేంద్రంలోని



గ్రామపంచాయతీలోని ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా నామినేషన్ల ప్రక్రియ ముగిసిన వెంటనే టీ పోల్ యాప్ లో ప్రతి నామినేషన్ లను పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించినట్లుగా తెలిపారు. ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొలంలో మట్టి నమూనాల సేకరణ

**సోన్, డిసెంబర్ 5 సూర్య మేజర్ న్యూస్:** ప్రపంచ నేలల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా సోన్ గ్రామంలోని పోగుల పోశెట్టి పొలంలో శుక్రవారం మట్టి నమూనాలు సేకరించి పరీక్షించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి వినోద్ కుమార్



తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేల ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన పంట దిగుబడి వస్తుందని, కాబట్టి పంట వేయుటకు ముందు రైతులు విధిగా మట్టి పరీక్ష చేసుకొని సిఫార్సు మేరకే ఎరువులు వాడాలని తద్వారా రైతుల పెట్టుబడి ఖర్చు తగ్గడమే కాకుండా అవసరమైన ఎరువులను మాత్రమే వేయవచ్చని సూచించారు. నేలలో సేంద్రియ కర్బన శాతం పెరిగి నేల ఆరోగ్యంగా ఉంటుందని , కేవలం 2 నిమిషాల్లో మట్టి పరీక్ష చేయు డిజిటల్ టెక్నాలజీ ఏఐ ఆధారిత పరికరం మండల పరిధిలో అందుబాటులో ఉన్నదని, రైతులు సేవలు వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు అశోక్ కుమార్,ఉమా మహేశ్వరి,భూసార పరీక్ష కేంద్ర నిర్వాహకులు షహనాజ్,రైతులు పాల్గొన్నారు.

## సెయింట్ జాన్స్ హై స్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహణ

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 05, సూర్య మేజర్ న్యూస్** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల సెయింట్ జాన్స్ హై స్కూల్లో శుక్రవారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం




జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులు వివిధ రకాల సైన్స్ కు సంబంధించిన ఎగ్జిబిట్స్ తో పాల్గొన్నారు. ఇన్నోవేటివ్ ప్రాజెక్టులు, పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక విజ్ఞానం వంటి విభాగాల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ పొన్నాల వినయ్, ప్రిన్సిపల్ పొన్నాల సుమన్ మాట్లాడుతూ..విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించడం తోపాటు వారిలో కొత్త ఆలోచనలను ప్రోత్సహించేందుకు ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, ఇందులో పాల్గొన్న విద్యార్థుల సృజనాత్మకతను ఇందుకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులను అభినందించారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో

# బీసీల సత్తా చాటాలి

### - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలగాలి

### - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరెడ్ల శ్రీనివాస్

**శ్రీరాంపూర్ డిసెంబర్ 05 సూర్య మెజార్ న్యూస్** స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు అయ్యేలా బీసీల సత్తా చాటాలని బీసీ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేడ్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో మైదానంలో చాయ్ పే చర్చ కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... బీసీలకు ఇస్తానన్న 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా రాష్ట్ర వ్యాప్తంగా 17 శాతం మంచిర్యాల్ జిల్లాలో ఏడు శాతం ఇవ్వడాన్ని బీసీ సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తూది మొత్తం 306 పంచాయితీ లకు గాను 23 బీసీలకు కేటాయించడం అంటే గ్రామస్థాయిలో బీసీలను రాజకీయంగా అణచివేయడమే తప్ప మరొకటి కాదని అన్నారు. జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో బీసీల సత్తా చూపిస్తామని అన్నారు. ఇప్పటికైనా అన్ని పార్టీలతో అఖిలపక్షం ఏర్పాటు చేసి కేంద్ర



ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి జరుగుతున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లును పెట్టె విధంగా రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి తీసుకురావాలని, చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి మీ నాయకుడు రాహుల్ గాంధీతో మాట్లాడి పార్లమెంటు సమావేశాలను అడ్డుకోవాలని డిమాండ్ చేయడం జరిగినది. ఈ రాష్ట్రంలో బీసీలకు న్యాయంగా రావాల్సిన రిజర్వేషన్లు అమలు కావాలంటే అన్ని పార్టీలు చిత్తశుద్ధితో పనిచేస్తేనే సాధ్యమవుతాయని అన్నారు. తమిళనాడు తరహాలో రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో పెడితేనే తప్ప బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత ఉంటుందన్నారు. బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగ ,స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇవ్వాలని లేనిపక్షంలో బీసీల నుంచి తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకోవాల్సి వస్తుందన్నారు. వివిధ కుల సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ... బీసీ భావజాలాన్ని నియోజకవర్గాలకు మండలాలకు గ్రామస్థాయికి విస్తరించినప్పుడే బీసీలకు రాజ్యాధికారం సిద్ధిస్తుందని మన ఓటు మనకే వేసుకుని బీసీలను అత్యధిక మందిని గ్రామ సర్పంచులు గా గెలవడానికి కంకణబద్ధులై పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పూదారి కుమార్, బీసీ సమాజ్ జిల్లా నాయకులు వేముల కిరణ్, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల చంద్రయ్య, బీసీ సమాజ్ నాయకులు ఆడెపు సురేష్, తాటిపాముల సమ్మయ్య, ఎనగందుల వెంకటేష్, గాజుల సంపత్, చల్ల శ్రీనివాస్, పూదరి కుమార్, వెయ్యికండ్ల శ్రీకాంత్, సూర్య కిరణ్, గుజ్జేటి నరేష్, పూదరి కృష్ణ, పొట్లబత్తిని రాజేష్ బీసీ నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థుల ప్రకటన

**కాసిపేట, డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్ :** కాసిపేట కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థుల ప్రకటనను అధికారికంగా ప్రకటించారు.మండలంలో అన్ని గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని, కార్యకర్తలు అందరూ కలిసి సమిష్టిగా



పనిచేయాలని, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే వినోద్ తెలిపినట్లు మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ తెలిపారు. దేవాపూర్ మడావి వెంకటేష్, మద్దిమడ ఆడే దివ్య, సోనాపూర్ చుక్కారావు, వెంకటాపూర్ పెంద్రం శంకర్, రొట్టెపల్లి ఆత్రం కళావతి, మల్కపల్లి వల్కచిలుకయ్య, తాటిగూడా మడవి వెంకటేష్, కొండాపూర్ ఉత్తురి సుజాత, కోనూరు అప్పాని శ్రీనివాస్, కోమటిచెను బుక్య శాంత, బుగ్గ గూడెం నవనందుల పుష్పలత, ముత్యంపల్లి చాకటి సుగుణ, మామిడిగూడ బానోతు రాని, సోమగుడం (కె) కున్సోతు చైతన్య, పెద్దనపెల్లి వేముల కృష్ణ లను కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థులను తెలిపారు. త్వరలో మిగిలిన గ్రామ పంచాయతీల అభ్యర్థుల ప్రకటన ఉంటుందని ప్రదీప్ తెలిపారు.

### ఆర్మీ ఉద్యోగం సాధించిన చిరంజీవిని

## ఆదర్శంగా తీసుకోవాలి: ప్రిన్సిపాల్

### అగ్ని వీర్ గా ఎంపికైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి

**కాగజ్ నగర్, డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్:.** కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎ ప్రథమ సంవత్సరం పూర్తి చేసిన మండల చిరంజీవి ఇండియన్ ఆర్మీలో అగ్ని వీర్ ఉద్యోగానికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి తెలిపారు.ఆర్మీలో ఉద్యోగం సాధించి ఇటీవల మధ్యప్రదేశ్ లో విజయవంతంగా అగ్నివీర్ శిక్షణ పూర్తి చేసుకుని త్వరలో విధులలో చేరబోతున్న మండల చిరంజీవిని కళాశాల ప్రిన్సిపల్ కె శ్రీదేవి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డి లక్ష్మీనరసింహం మరియు అధ్యాపక బృందం,విద్యార్థులు శుక్రవారం శాలువాతో సత్కరించి పూల బొకే ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కే.శ్రీదేవి మాట్లాడుతూ నిత్యం క్రమశిక్షణతో ఉండి చిన్న వయసులోనే ఉద్యోగం సాధించిన చిరంజీవిని ఇతర విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బి.వెంకటేశం,రోజ్ మేరి,సి.హెచ్ సత్యనారాయణ పాల్గొన్నారు.



## అభ్యర్థులంతా ఎన్నికల నియమావలి పాటించాలి - ఎల్ విజయ

**ఆదిలాబాద్ డిసెంబర్ 05,సూర్య మేజర్ న్యూస్**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులంతా ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని వ్యయ పరిశీలకులు ఎల్. విజయ అభ్యర్థులకు సూచించారు గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడతలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు గాదిగూడ, నార్నూర్, ఇంద్రవెల్లి, ఉట్నూర్ మండలాలలో వ్యయ పరిశీలకులు ఎల్. విజయ పరిశీలించి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులతో ఆమె మాట్లాడుతూ, పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ ఎన్నికల నియమావళిని అనుసరించి తప్పనిసరిగా వారి వ్యాయాలను తెలియజేయాలని తెలిపారు. సహాయ వ్యయ పరిశీలకులకు రోజువారిగా అభ్యర్థుల ఖర్చుల వివరాలను అందజేయాలని చెప్పారు. లేనిపక్షంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి అభ్యర్థులకు ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని ఆమె పేర్కొన్నారు.

## బిజెపిలో పలువురు యువకుల చేరిక

### - కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్.

**బెల్లంపల్లి, డిసెంబర్ 05, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం కన్నేపల్లి మండలం విగామ్ గ్రామానికి చెందిన సాయి కిరణ్ తో పాటు పలువురు యువకులు శుక్రవారం బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్



సమక్షంలో బిజెపిలో చేరడం జరిగింది. సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరు వెంకటేశ్వర గౌడ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పాలనను మెచ్చి పెద్ద ఎత్తున యువత బిజెపిలో చేరుతున్నారని గ్రామ స్వరాజ్యం బిజెపి తోనే సాధ్యమని పలువురు విశ్వసిస్తున్నారని ప్రజల విశ్వాసానికి అనుగుణంగా బిజెపి పని చేస్తుందని అన్నారు. బిజెపి లో చేరిన సాయి కిరణ్ కు భారతీయ జనతా పార్టీ పూర్తిగా మద్దతు ఉంటుందని వారి గెలుపుకు పార్టీ కార్యకర్తలు కృషి చేస్తారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి భీమిని మండల అధ్యక్షుడు కొంక సత్యనారాయణ, బిజెపి జిల్లా కార్యదర్శి వైద్య శ్రీధర్ తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి రైల్వే క్వార్టర్లను పరిశీలించిన రైల్వే డివిజనల్ ఇంజనీర్ అభిరామ్

**బెల్లంపల్లి, డిసెంబర్ 05, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి రైల్వే స్టేషన్ చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను తక్షణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ మేనేజర్ అభిరామ్ పరిశీలించారు. మూడవ ప్లాట్ ఫారం,రెండో ప్లాట్ ఫారం పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను డివిజనల్ ఇంజనీర్ ఆదేశించారు. అంతేకాకుండా తాండూరు మండలం రేచిని రైల్వే స్టేషన్ లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సైడింగ్ ట్రాక్ మిషన్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట బెల్లంపల్లి రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఏ. గోపి, ఎస్ఈపిడబ్ల్యూ కృష్ణ ప్రసాద్, ఎస్ ఎస్ ఈ పీ వే ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**కాసిపేట,డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్ :**

కాసిపేట మండలంలోని కాంగ్రెస్ పార్టీలోకి శుక్రవారం చేరికలు జరిగాయి. బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చొక్కారావు, తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. మండలంలోని సోనాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, సీనియర్ నాయకులు రాజమౌళి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కుడిమేత చొక్కారావు,పెంద్రం సింగ్, కోట్నాక తిరుపతి, సీడం ఇసురు, చాకటి జైతు, గంగారం, చాకటి లక్ష్మణ్,సీడం సోం పటేల్, తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో ఉన్నారు.



## బాల్య వివాహ నిర్మూలనపై అవగాహన సదస్సు - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, డిసెంబర్ 05,సూర్య మేజర్ న్యూస్**



జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాల్ వివాహ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ, ష్యూర్ ఎన్జీవో సంయుక్తంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమానికి పండితులు, మౌలానా, పాస్టర్లు హాజరయ్యారు. ముందుగా జిల్లా బాలల సంరక్షణ అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బాల్య వివాహాల నిర్మూలనకై జిల్లా బాలల పరిరక్షణ విభాగం, ష్యూర్ ఎన్జీవో ఆధ్వర్యంలో చేస్తున్నటువంటి అవగాహన కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాల్య వివాహ నిషేధ చట్టం-2006 పై అందరికీ అవగాహన ఉన్నప్పటికీ బాల్యవివాహాలు నేటికి జరగడం బాధాకరమన్నారు. బాల్య వివాహాల్లో పాల్గొన్న వారందరిపై ఎఫైర్ నమోదు చేసేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చిన్న వయసులో పెళ్లిళ్లు చేస్తే వారి భవిష్యత్తు తో పాటు పుట్టబోయే పిల్లల ఆరోగ్యం పడవుతుందని, బాల్య వివాహాల నిర్మూలనపై ముహూర్తాల సమయంలో, ఆయా పూజ కార్యక్రమాల్లో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ఆర్థిక సమస్యలతో పిల్లలు చదువుకు దూరం అవుతున్నారని, చదివే వయసులో పెళ్లిళ్లు చేయవద్దని వారి పేదరికాన్ని జయించి ఉన్నతస్థాయిలో స్థిరపడ్డ విజయగాథలతో తల్లితండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. బాల్ వివాహ ముక్త్ భారత్ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలకు పెళ్లిళ్లు చేయాలని తమ దగ్గరకు వస్తే ముందుగా అన్ని విద్యారత పత్రాలు చూడాలని సూచించారు. ష్యూర్ ఎన్జీవో ఆధ్వర్యంలో ముద్రించిన బాల్య వివాహం చట్టపరమైన నేరం హెచ్చరిక వాల్ పోస్టర్లను సంబంధిత మత పెద్దలతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం మత పెద్దలు, ఎన్జీవో ప్రతినిధులు కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, జిల్లా సంక్షేమ అధికారి కె మిల్కా, జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్, సిడబ్ల్యుసి చైర్మన్ వెంకట్ స్వామి, సభ్యులు సమీర్ ఉల్ల ఖాన్, దశరథ్, డేవిడ్, ష్యూర్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ వినోద్, అర్చక సంఘం సభ్యులు, చర్చి పాస్టర్లు, మౌలానా ఖాజీ లు, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్



సతీష్ కుమార్,డిసిపియు, ఐసిపిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలానికి చేరిన ఎన్నికల బ్యాలెట్ బాక్సులు

**కాసిపేట, డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్ :**

కాసిపేట మండలానికి శుక్రవారం పంచాయితీ ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు చేరుకున్నాయి. మండలానికి వచ్చిన బ్యాలెట్ బాక్స్ లను



కాసిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భద్రపరిచారు. కార్యక్రమంలో ఎంపీఓ షేక్ సప్దర్ అలీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు లక్ష్మయ్య, సీనియర్ సహాయకులు ఆకుల లక్ష్మీనారాయణ, తిరుపతి తదితరులు ఉన్నారు.

## దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

### - అదిలాబాద్ ఎంఈవో సెక్టోరియా అధికారి తిరుపతి
### - భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**సిరికొండ డిసెంబర్ 5 సూర్య మేజర్ న్యూస్**

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని అదిలాబాద్ ఎంఈవో సెక్టోరియా అధికారి తిరుపతి అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పునస్కరించుకొని శుక్రవారం సిరికొండ మండలంలోని భవిత కేంద్రంలో సాదరంగా నిర్వహించారు. సామాజిక చైతన్యంతో పాటు దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం లక్ష్యంగా కార్యక్రమాన్ని వేడుకగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ దివ్యాంగులు విద్య, క్రీడలు, ఉపాధి సహా పలు రంగాల్లో ప్రతిభ చాటుతున్నారన్నారు. భవిత కేంద్రం ద్వారా జరుగుతున్న సేవలు, శిక్షణా కార్యక్రమాలు దివ్యాంగుల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థుల కోసం నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు సంతోష్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జ్ హెచ్ఎంలు జాదవ్ సంతోష్, ప్రవళిక, ఎస్జీటీ టీవర్స్ సురేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## పోటా పోటీగా సర్పంచ్ అభ్యర్థుల ప్రచారాలు

### - కీలకంగా మారిన బీసీల ఓట్లు
### - మారిన ఓటర్ల ఆలోచన
### - పేద ఆడబిడ్డ సరోజ వైపే మొగ్గు..?

**పెంబి, డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ జిల్లా పెంబి గ్రామ పంచాయతీలో రోజు, రోజుకి సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. మండలంలో మేజర్ గ్రామ పంచాయతి కావడంతో సర్పంచ్ పదవికి తీవ్ర పోటీ నెలకొంది. పెంబి గ్రామ పంచాయతీకి ఈ సారి ఎస్సి రిజర్వేషన్ రావడంతో నామినేషన్ వేసిన అభ్యర్థులు నువ్వా నేనా అనే విధంగా వారి గుర్తులతో ప్రచార జోరును కొనసాగిస్తున్నారు.

### మారిన ఓటర్ల ఆలోచన

పెంబి గ్రామ పంచాయతీ పరిధిలో ఈ సారి ఓటర్లు భిన్న తీర్పు ఇచ్చేంచుకు ఆసక్తి చూపుతున్నట్టు సంకేతాలు కనిపిస్తున్నాయి.గ్రామంలో గతంలో రిజర్వేషన్ ఏదైనా ఒకటి, రెండు సామజిక వర్గాల అధీనంలోనే అభ్యర్థుల మధ్య పోటీ ఉండేది. కానీ దానికి పూర్తి విభిన్నంగా ఈ సారి ఎస్సి రిజర్వేషన్ కావడంతో పదుల సంఖ్యలో నామినేషన్లు ధాఖలు అయ్యాయి.కొంతమంది ఉపసంహారించుకోగా 5 గురు అభ్యర్థుల మధ్య పోటీ తీవ్ర స్థాయిలో ఏర్పడింది. దీంతో గతంలో కీలకంగా ఉన్న ఎస్సిల ఓట్లు ఈ సారి చీలనుండడంతో, బీసీ, మైనారిటీ ల ఓట్లు అభ్యర్థులకు కీలకం అయ్యాయి.డబ్బు, పలుకుబడి ఉన్న అభ్యర్థుల కంటే నిత్యం ప్రజల్లో ఉండి, అన్యాయాన్ని ప్రశ్నించే అభ్యర్థులకు, పార్టీ లకు అతీతంగా అభ్యర్థి వ్యక్తిత్వం చూసి ఓటు వేసేందుకు ఓటర్లు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తుంది.

### మహిళా అభ్యర్థి సరోజ వైపు మొగ్గు...?

పెంబి గ్రామ సర్పంచ్ పదవి కి ప్రధానంగా 5 గురు అభ్యర్థుల మధ్యే పోటీ



ఉండనున్నట్లు ప్రచారం సాగగా అందులో మహిళా అభ్యర్థి గోదూరి సరోజ ప్రధాన పోటీ దారు గా ఉన్నట్లు ఓటర్ల నాడి.ఈ మహిళా అభ్యర్థి సరోజ వైపే ఓటర్లు మొగ్గు చూపుతున్నట్టు గుసగుసలు కూడా మెండుగా వినిపిస్తున్నాయి.బిఆర్ఎస్ పార్టీ నేపథ్యం, గతంలో వార్డు మెంబర్ గా గెలిచి పని చేసిన అనుభవం ఉండటంతో గ్రామంలో మహిళా ఓటర్ల ఆసక్తి ఎక్కువ ఉన్నట్లు తెలుస్తోంది. పెంబి గ్రామంలో బలమైన బీసీ సామజిక వర్గానికి చెందిన నాయకులు బిఆర్ఎస్ కూడా ఉండటం సరోజకు కలిసచ్చే అవకాశం.మండల కేంద్రంలో అన్ని సామాజిక వర్గాల నుండి సానుభూతి పరులు ఉండటంతో, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఏకతాటిపై సరోజ పక్షాన ఉంటే గెలుపు తధ్యం అని గ్రామ మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# కేకే5 గనిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

## - ఏఐటీయూసీ నాయకులు కంది శ్రీనివాస్

**మందమర్రి, డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్.**




కేకే5 గనిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మందమర్రి ఏరియా బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఏరియాలోని కేకే5 గని ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ గాండ్ల సంపత్ అధ్యక్షతన గనిపై నిర్వహించిన సమావేశానికి ఏరియా బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని కేకే5 గనిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కార్మికులతో కలిసి యజమాన్యానికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం కంది శ్రీనివాస్, గాండ్ల సంపత్ లు మాట్లాడుతూ నాణ్యమైన హ్యాండ్ గ్లౌజెస్ ఇవ్వాలని, అదేవిదంగా ఎంవీటీసీ నుండి కేకే 5 గనివరకు విపరీతంగా దుమ్ము ధూళితో విధులకు వచ్చే కార్మికులు ఇబ్బంది పడుతున్నారని, తక్షణమే వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేసి దుమ్ము లేవకుండా నీళ్లు చల్లించాలని కోరారు. చలి తీవ్రత పెరిగిన నేపథ్యంలో అర్హత ఉన్న ఉద్యోగులకు వాంకోట్ లు ఇవ్వాలని, ఎన్నో సంవత్సరాలుగా ఎస్ డి ఎల్ యంత్రాలపై యాక్టింగ్ చేస్తున్న ఉద్యోగులకు ప్రమోషన్ కల్పించాలని, కార్మికులపై మోపుతున్న పని భారాన్ని తగ్గించాలని అన్నారు. అదేవిదంగా పాల చెట్టు దగ్గర నుంచి గని వరకు గుంతల మాయనగా మారిన రోడ్డుని మరమ్మతులు చేపట్టాలని కోరుతూ తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కేకే 5 గని మేనేజర్ శంబునాద్ పాండే కు కార్మికుల సమక్షంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజేశం, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ప్రేమ్ లాల్, సొట్ట కొండయ్య, జవాజి శ్రీనివాస్, ఇప్ప నరేందర్, గుగులోతు రాంబాబు, గాజే హేమచందర్, భూక్య తిరుపతి, రేకుంట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించి మెరుగైన వైద్య సేవలు అందించాలి ... జిల్లా వైద్యాధికారి

**ఆసిఫాబాద్,డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్ :**



వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని అలాగే మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి సీతారాం అన్నారు. కార్యాలయంలో కార్యాలయ సిబ్బందితో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది అందరూ సకాలంలో ఉండాలని ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఎవరైనా మూడు రోజులు సరైన సమయంలో విధులకు రానీ యడలో ఆ ఉద్యోగికి ఒకరోజు క్యాజువల్ లీవ్ కింద పరుగనిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## యువత కాంగ్రెస్ పార్టీలో చేరిక

**తిర్యాణి సూర్య మేజర్ న్యూస్**

తిర్యాని మండలంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో గంభీరావు పేట్ గ్రామానికి చెందిన జడ బీరయ్యతో పాటు పలువురు యువకులకి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిత్తారిసాగర్, జమ్మిడి



కిష్టయ్య, కోర్వి రాహుల్, కదారి బీరయ్య, సామీ, పెద్దల చిన్నయ్య, జడ కుమార్, కదారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి చేయూత అందించిన అల్లూరి రాజు

**పెంచికల్ పేట్ ,డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్ :**

పెంచికల్ పేట్ మండలంలోని అగర్గూడ గ్రామానికి చెందిన శనిగారం పార్వతి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువకుడు అల్లూరి రాజు ఆ కుటుంబానికి చేయూతని అందించారు.రాజు మాట్లాడుతూ వారి ఆర్థిక స్థోమత బాగాలేక పోవడంతో వారికీ బియ్యం, వంట సామాగ్రి పంపిణీ



చేయడం జరిగిందని ఎల్లవేళలా ఆ కుటుంబానికి అండగా ఉంటానని రాజు భరోసా ఇచ్చాడు. గ్రామస్తులు రాజును అభినందించారు.

## పోలింగ్ బూత్ స్టేషన్ న్ను సంద ర్శించి న...సి ఐ,ఎస్ ఐ

**భీమిని,డిసెంబర్5, సూర్య మేజర్ న్యూస్:**

సర్పంచ్ ఎన్నికల నేపాధ్యం లో..శుక్రవారం మండలం లోని చిన్నగూడిపేట్ పూలింగ్ బూత్ స్టేషన్ న్ను తాండూర్ సి ఐ దేవయ్య తో పాటు భీమిని ఎస్ ఐ విజయ్ కుమార్ పరిశీ లించా రు ఈసందర్భం గా ప్రజలతో మా ట్లాడారు





సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా నీవహించేసుకు సహకరించాల న్నా రు, అలాగేఓ టు హక్కు ను వియోగించు కో వాలని సూచిచారు.

## మాదకద్రవ్య ముక్త సమాజానికై కృషి -సమూహ ఫౌండేషన్

**మంచిర్యాల టౌన్, డిసెంబర్ 5,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా ముల్కల పాఠశాలలో శుక్రవారం సమూహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యల వలన యువత కు కలిగే నష్టాలు, మాదకద్రవ్య ముక్త సమాజానికై కృషి చేస్తూ, మాదకద్రవ్యల నిర్మూలన పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమూహ ఫౌండేషన్ కోఆర్డినేటర్ జెల్లపెల్లి అంజన్న మాట్లాడుతు దేశ భవిష్యత్ కు పునాదిగా నిలవాల్సిన యువత ఆల్కహాల్ & మాదక ద్రావ్యాల మత్తులో జీవితాన్ని చిత్తూ చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.గంజాయి, డ్రగ్స్, మద్యపానం వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు.మాదకద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో పూర్తిగా రూపుమాపేందుకు ఉద్యమంలా ప్రతీ ఒక్కరూ కదిలి రావాలన్నారు.మంచిర్యాల జిల్లాని డ్రగ్ రహిత జిల్లాగా మార్చే సంకల్పంలో యువత కీలకంగా వ్యవహారించాలని సూచించారు.ఒత్తిడికి లోనై సినిమాలు, ఇతర ప్రచార మాధ్యమాల ప్రభావంతో డ్రగ్స్కు అలవాటు పడటం విచారకరమన్నారు. ఒత్తిడిని జయించేందుకు యోగా, ధ్యానం, క్రీడలపై దృష్టి సారించాలన్నారు. కళాశాలల యాజమాన్యాలు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలను ప్రోత్సహించాలని సూచించారు.మత్తుపదార్దాల బారిన పడిన వారికీ భరోసాగా మంచిర్యాల పట్టణం లో డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైద్యుల పర్యవేక్షణలో ఉచిత వైద్యం, కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమం ముగింపులో విద్యార్థులు మాదకద్రవ్య ముక్త సమాజం కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.




## బాలికలలో ధైర్యం, అవగాహన పెంపు మా ప్రధాన లక్ష్యం - షీ టీమ్ ఎస్ ఐ ఉషారాణి

**మంచిర్యాల టౌన్, డిసెంబర్ 5,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల పట్టణంలోని రెవెలేషన్ పాఠశాలలో శుక్రవారం మంచిర్యాల షీ టీమ్ ఎస్ ఐ ఉషారాణి ఆధ్వర్యంలో మహిళ రక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా భద్రత, బాలికల రక్షణ, వేధింపుల నివారణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు, బాలికలపై జరిగే వేధింపులు, ఈవ్ టిజింగ్, సోషల్ మీడియాలో వేదింపులు, అసభ్య ప్రవర్తనలు వంటి ఘటనలను అరికట్టేందుకు షీ టీమ్ పోలీసులు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు. అత్యవసర సమయం లో డయాల్ 100/112, 181 మహిళా హెల్ప్ లైన్ నెంబర్లను విద్యార్థులు గుర్తుంచుకోవాలని సూచించారు. పాఠశాల నుండి ఇంటికి వెళ్లే మార్గంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, వేధింపులు ఎదురైతే వెంటనే రామగుండం కమీషనరేట్ షీ టీమ్ నెంబర్ 6303823700, మంచిర్యాల షీ టీమ్ నెంబర్ 8712659385 సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు తెలిపారు. సైబర్ వేధింపులపై బాధపడుతున్న బాలికలు తమ ఫిర్యాదులను పోలీసులకు తెలియజేయాలని, అన్ని రకాల ఫిర్యాదులను గోప్యంగా స్వీకరిస్తామని భరోసా కల్పించారు. సోషల్ మీడియాలో తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్టులు అంగీకరించ కూడదని, వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు. బాలికల భద్రత కోసం రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది తెలిపారు. మీలో ధైర్యం, అవగాహన పెంపు మా ప్రధాన లక్ష్యం అన్నారు. ఏ సమస్య అయినా వెంటనే పోలీసులకు తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షి టీమ్ సిబ్బంది,కానిస్టేబుల్ సతీష్,మహిళా కానిస్టేబుళ్లు శ్రీలత,శైలజ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ ,స్కూల్ టీచర్లు, సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎస్ జి ఎఫ్ లో కార్మల్ విద్యార్థిని ప్రతిభ

**మంచిర్యాల టౌన్, డిసెంబర్ 5,సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ఆటల పోటీలో టేబుల్ టెన్నిస్ విభాగం లో మంచిర్యాల జిల్లా కార్మల్ పాఠశాల విద్యార్థిని ఉత్తమ ప్రదర్శన తో జట్టు విజయం లో కీలక



భూమిక పోషించింది. ఖమ్మం జిల్లా లో డిసెంబర్ 1-4 వరకు జరిగిన ఎస్ జి ఎఫ్ లో టేబుల్ టెన్నిస్ విభాగం లో కార్మల్ పాఠశాల విద్యార్థిని సత్య చేతుర్వేది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కెప్టెన్ గా ఉత్తమ ప్రదర్శన తో రాష్ట్ర స్థాయి లో త్రితీయ స్థానం లో నిలిచి,జట్టు ఛాంపియన్ గా నిలవడం లో ముఖ్య పాత్ర పోషించారు.సత్య చేతుర్వేది ని స్కూల్ సిబ్బంది, పలువురు అభినందించారు.

## పాముకాటుకు గురై చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**మందమర్రి, డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని చిర్రకుంట గ్రామంలో పొలంలో పనిచేస్తుండగా పాముకాటుకు గురైన రైతు, జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిర్రకుంట గ్రామానికి చెందిన కంది ముకుంద రెడ్డి (60) ఎప్పటిలాగే చిర్రకుంట శివారులోని తన పొలానికి వెళ్ళి వ్యవసాయం పనులు చేస్తుండగా ఈ నెల 3వ తారీఖు సాయంత్రం నాలుగు గంటల సమయంలో విషపూరిత పాము వచ్చి అతడి ఎడమ కాలి పాదం పైభాగంలో కాటు వేసింది. వెంటనే అప్రమత్తమైన తోటి రైతులు అతడిని చికిత్స నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ రెండు రోజులుగా చికిత్స పొందుతున్న ముకుంద రెడ్డి పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉదయం మృతి చెందాడు. మృతుడికి భార్య, కూతురు, కొడుకు సంతానం ఉన్నారు. ఈ సంఘటనపై మృతుడి అన్న కొడుకు కంది నరేందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మందమర్రి ఏఎస్ఐ మాజీద్ ఖాన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు

# సైబర్ నేరాలపై అవగాహన

**- సోషల్ మీడియా జాగ్రత్తలు, డిజిటల్ అరెస్ట్ మోసాలపై విద్యార్థులకు సూచనలు. - సైబర్ నేరాల నివారణలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలి**

**- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**

**నిర్మల్ ప్రతినిధి డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్.**

నిర్మల్ జిల్లాలోని సోన్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, సోన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, షీ టీమ్ సిబ్బంది, భరోసా ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ నేరాలపట్ల అవగాహన కల్పిస్తూ వివిధ అంశాలపై సూచనలు అందించారు.సైబర్ మోసాలు జరిగిన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాల్సిన విధానం, గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత, ఎన్‌సిఆర్‌పి పోర్టల్‌కు రోజూ నమోదు అవుతున్న కాల్స్ సంఖ్య గురించి వివరించారు. పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో విద్యార్థులు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాగే సైబర్








మోసాల ద్వారా ప్రజలు కోల్పోతున్న డబ్బు, జాగ్రత్తలు తీసుకోకపోతే జరిగే నష్టాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఫోన్ ద్వారా ఫేక్ అధికారుల పేరుతో భయపెట్టే దందాలు, సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవడం వల్ల కలిగే ప్రమాదాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం చివరిలో విద్యార్థులతో కలిసి ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ నోడల్ ఆఫీసర్ రవీందర్ నాయక్, షీ టీమ్ ఎస్ఐ సుమాంజలి, సోన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, షి టీమ్ సిబ్బంది, భరోసా సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**భైంసా రూరల్,నవంబర్ 05,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మాటేగాం గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న నామినేషన్ కేంద్రాన్ని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రంలో కొనసాగున్న ఏర్పాట్లను గ్రామ పంచాయతీ కార్యదర్శి కమలను అడిగి తెలుసుకున్నారు.వీరితో పాటుగా జిల్లా అధికారులు,రిటర్నింగ్ అధికారి తదితరులు ఉన్నారు.

# పెన్షన్ ఎందుకు పెంచరు

### -వికలాంగుల సంక్షేమ సహాయ సంఘం డిమాండ్

**భైంసా టౌన్,నవంబర్ 05,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ముందర దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం వికలాంగుల కు వెంటనే పెన్షన్ పెంచాలని,సరైన సమయానికి పెన్షన్ ఇవ్వాలని,సదరం క్యాంప్ భైంసా ప్రభుత్వ హాస్పిటల్లో నిర్వహించాలని, అన్ని రకాలుగా సంక్షేమ పతకాల్లో అర్హులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు బురుగులరాజు,కార్యదర్శి భోజరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కట్ చేసి సంబరాలుచేసుకున్నారు.అదేవిధంగా ఎల్వి ప్రసాద్ ఐ కేర్ అడ్మినిస్ట్రేషన్ కో ఆర్డినేటర్ సాయన్న,బాబు గుడ్డి వారికి నడవడానికి చేతి కర్రలు ఉచితంగా పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలోనర్సారెడ్డి,లక్ష్మి,జనార్దన్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## మొదటి విడత ఎన్నికల విధులు నిర్వహించే అధికారుల తొలి దశ ర్యాండమైజేషన్ పూర్తి

**నిర్మల్ ,సూర్య మేజర్ న్యూస్ :**

మొదటి విడత ఎన్నికల విధులు నిర్వహించే అధికారుల తొలి దశ ర్యాండమైజేషన్ పూర్తి.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పర్యవేక్షణలో పకడ్బందీగా సాగిన ర్యాండమైజేషన్ ప్రక్రియ.కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. మొదటి విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు తొలి దశ ర్యాండమైజేషన్ మండలాల వారిగా నిర్వహించారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో



జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.ర్యాండమైజేషన్ ప్రక్రియ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాల్లో ఎన్నికల విధులు నిర్వహించేందుకు సరిపడినంత మంది పిఒ, ఓపిఒ లను నియమించనున్నారు. ఎన్నికల నిర్వహణకు సిబ్బంది అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అవసరానికి 20 శాతం అదనంగా అధికారులను నియమించుకున్నట్లు పేర్కొన్నారు. దీనిద్వారా ఎన్నికల నిర్వహణలో అధికారుల కొరత తలెత్తకుండా ఉంటుందని అన్నారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, డిఈఓ భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా టిఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం.

**మంచిర్యాల టౌన్, డిసెంబర్ 5,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా సర్వే ఏడి, తహశీల్దార్ కార్యాలయంలో టీఎన్జీవో మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ , టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో 50 నాన్ గెజిటెడ్ ఉద్యోగులు




టీఎన్జీవో సభ్యత్వం తీసుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు కలిపి ప్రతి రోజు మధ్యాహ్నం సమయంలో మీ యూనిట్ లో ఉన్న అన్ని శాఖల ఉద్యోగులను కలుసుకొని డిసెంబర్ 10 లోపు సభ్యత్వం పూర్తిచేసి రాష్ట్రంలోనే మంచిర్యాల జిల్లా ఆదర్శంగా ఉండాలని కోరారు.జిల్లాలోని ఉద్యోగులకు ఎటువంటి సమస్యలు ఉన్న టీఎన్జీవో జిల్లా సమస్యల పరిష్కారంలో ముందు ఉంటదని తెలిపారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు,టిఎన్జీవో మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి, సంయుక్త కార్యదర్శి సునీత, ఏడి శ్రీనివాస్, డిఐ నసీర్, ఏడి శేషురావు,సర్వేయర్స్ కుమార్ సైదులు, సర్వే ,రెవెన్యూ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని ఆదుకున్న మోహన్ రావు పాటిల్

**భైంసా రూరల్,నవంబర్ 05,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మాటేగాం గ్రామంలో కరెంటు షాక్ వల్ల అగ్రే పోసాని అనే నిరుపేద కుటుంబానికి చెందిన ఇల్లు పూర్తిగా కాలిపోయింది.విషయం తెలుసుకున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావు పాటిల్ బాధితులను పరామర్శించి,ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు.ఆపత్కాలంలో పేద ప్రజలకు ట్రస్ట్ ఎల్లప్పుడూ సహాయం చేస్తుందని ఆయన భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుభాష్ పాటిల్,మాజీ సర్పంచ్ శ్యామ్ రావు పటేల్,శ్రీకాంత్,న్యాలంవర్ సాయినాథ్,దేవరావు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## విట్టోలి తాండ గ్రామంలో జై వీర్ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన

**ముధోల్,డిసెంబర్ 05,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండలం విట్టోలి తాండ గ్రామంలో జై వీర్ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపనను పౌరదేవి పిఠాధిపతి శేఖర్ మహారాజ్‌చే శంకు స్థాపన చేయడం జరిగింది. అలాగే గత ఐదు రోజుల నుండి గ్రామ ఆడపడుచులు,గ్రామ యువకులు,పెద్దలు,సేవాలాల్ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భక్తులందరూ తొండప తండాలుగా తరలి రావడం జరిగింది.



## ఎన్నికల సందర్భంగా పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**నెన్నెల నవంబర్ 5 సూర్య మేజర్ న్యూస్**

రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఎన్నికల్లో శాంతి భద్రత కోసమే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ అన్నారు. శుక్రవారం



మండలంలోని నెన్నెల, మైలారం, గ్రామాలలో స్థానిక ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, అధికారులు, సిబ్బంది తో కలిసి ముఖ్యమైన రహదారులు, గ్రామాల్లో ని వాడలలో పోలీసు బృందాలు సైరన్ శబ్దంతో నడుచుకుంటూ వీధుల్లో తిరిగారు. ప్రజలకు పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిసేందుకే ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అక్రమాలు, డబ్బు పంపిణీ, బెదిరింపులు, ఓటర్లపై ఒత్తిడి వంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. గ్రామాల్లో శాంతి భద్రత కాపాడేందుకు ప్రత్యేకంగా ఫ్లాగ్ మార్చ్, పెట్రోలింగ్ చేస్తున్నట్టు తెలిపారు. ప్రతి ఓటు విలువైనది. ప్రజలు స్వేచ్ఛగా వారి ఓటు వేయడానికి అన్ని రకాల పటిష్టమైన భద్రత పరమైన బందోబస్త్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు శాంతియుత ఎన్నికలే పోలీస్లల క్ష్యం అని ఏసీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ హనుక్, తాళ్ళగురిజాల, నెన్నెల ఎస్సైలు, 35 మంది సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిల్ పేటలో ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సవం

**మందమర్రి, డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్.**

ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆదిల్ పేట గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మందమర్రి మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి నేల ఆరోగ్య సంరక్షణ విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్త జీవకోటికి ఆధారమైన నేలను భవిష్యత్తు తరాల వారికి ఆరోగ్యకరంగా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ముఖ్యంగా రైతు సోదరులు ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, సహజ సిద్ధ వ్యవసాయ విధానాలు పాటించి నేల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయ విధానాలు భాగంగా పశువుల పేడ, పచ్చిరొట్ట, వర్మీ కంపోస్ట్ వంటి వాటిని నేలకు అందించడం, భౌతిక మరియు జీవ కీటక నియంత్రణ విధానాలు అవలంబించి అధిక రసాయనాలను నేలకు కలపకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. అవసరమున్న మేరకు మాత్రమే దుక్కి చేయాలని ఎక్కువ లోతుగా దుక్కి చేయరాదని తద్వారా భూమికి అందించిన రసాయన ఎరువుల అవశేషాలు భూమి పొరల్లో నిలువ ఉండి చౌడు భూములుగా తయారవుతాయని కావున ప్రతి రైతు సరైన సేద్యపు విధానాలను పాటించాలని సూచించారు.

